RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 301 పేజీలు - 05 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్ మంగళవారం 9 జూలై 2024

## పేదరికం లేని సమాజమే మాలక్ష్యం.!




-మిమ్మల్ని కలవడం నాకు చాలా సంతోషంగా ఉంది.
-పదాదిలో దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా అనివృద్ధి చేస్తాం.
-ప్రతిభావంతులైన దివ్యాంగ విద్యార్థుల అభినందన సభలో మంత్రి లోకేష్
-సీట్లు సాధించిన 25మంది విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ ల బహుకరణ

2లో

## అమరావతి రక్షణకు చంద్రబాబు
# పక్కా ప్లాన్..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 08:
అమరావతీ రాజధాని విధ్వంసం ఒక కేసు స్టడీ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఒక రాజధానిని నిర్ణయించుకుని నిర్మాణం పనులు ప్రారంభించాక దానికి మళ్ళీ మార్చడం అన్నది ఇంతవరకూ ప్రపంచ చరిత్రలో ఎక్కడా జరగలేదని చంద్రబాబు చెప్పారు.అమరావతి లాంటి రాజధానిని కదపడం అన్నది తొలిసారిగా జరిగిందని అన్నారు. భవిష్యత్తులో తిక్క గాళ్ళు ఎవరైనా రాజధానిని కదపడానికి చూస్తారని అందువల్ల ఎవరూ అలాంటి పని చేయకుండా దేశంలోనే రాజధానుల కోసం ప్రత్యేక చట్టం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.
కేవలం ఏపీకి మాత్రమే కాదు దేశంలోనే అమరావతి రాజధానిని చూసి న్యాయపరంగా ఏమి చేయాలన్నది ఆలోచించాల్సి ఉందని ఆయన అన్నారు. అమరావతి రాజధాని విషయం అందరికీ ఒక గుణపాఠం గా మారిందని అన్నారు. అమరావతి రాజధాని శాశ్వతంగా అక్కడే ఉండేలా ప్రత్యేక చట్టాన్ని రూపొందిచనున్నారు.
అమరావతిని ఎన్ని తరాలు గడచినా ఎక్కడికీ తరలించకుండా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అవన్నీ తాము చేస్తామని అన్నారు. మొత్తం మీద చంద్రబాబు మాటలు చూస్తూంటే ఫ్యూచర్ లో ఎంతటి వారు అధికారంలోకి వచ్చినా అమరావతి రాజధాని అడుగు కూడా కదల్చలేకుండా న్యాయపరమైన కట్టుదిట్టాలు చేసేలా ఉందని అంటున్నారు.అవసరం అయితే ప్రత్యేక చట్టాన్ని కూడా తీసుకుని వస్తారని అంటున్నారు.చట్టం తన పని తాను చేసుకుపోతుంది%ౌ% చట్టం ఎవరికీ చుట్టం కాదు%ౌ% చాలాసార్లు ఇలాంటి డైలాగ్‌లు వినే ఉంటారు%ౌ% కానీ



ఇప్పుడు చట్టాన్ని ఎవరూ టచ్ చేయలేరు అన్న డైలాగ్ ఇక వినాల్సి వుంటుంది.ఎవరు పడితే వారు.. ఎప్పుడు పడితే అప్పుడు.. ఎలా తోస్తే అలా%ౌ% ఎడా పెడా నిర్ణయాలు తీసుకోకుండా%ౌ% ఓ చట్టాన్ని తయారు చేయాలని భావిస్తున్నారు ముఖ్యమంత్రి%ౌ% ఆ చట్టం ఏంటో తెలుసా? గత ఐదేళ్లలో నలిగిపోయి%ౌ% అత్యంత వివాదాస్పదంగా మారి%ౌ% ఒకటికి మూడంటూ భూములిచ్చిన రైతులను ముప్పు తిప్పలు పెట్టిన రాజధాని చట్టం%ౌ%. అవును రాజధాని అమరావతి చట్టం అత్యంత పకడ్బందీగా తయారు చేయాలని నిర్ణయించారు సీఎం చంద్రబాబు%ౌ% అమరావతి చట్టం ఎలా ఉంటుంది? చంద్రబాబు ప్లాన్ ఏంటి? రాజధాని తరలింపు అనే ఆలోచన ఎవరికీ రాకుండా ఉండేలా తన మానస పుత్రిక రాజధాని అమరావతి నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు పకడ్బందీగా అడుగులు వేస్తున్నారు. గత ప్రభుత్వ తీరుతో దెబ్బతిన్న రాజధాని అమరావతికి భవిష్యత్‌లోనూ ఎలాంటి ముప్పు వాటిల్లకుండా పక్కగా స్కెచ్ వేస్తోంది

మిగతా 2లో

## ఏపీ టెట్ షెడ్యూల్ విడుదల!

AP - TET

-రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) షెడ్యూల్ ను ప్రభుత్వం విడుదల చేసింది.
-అక్టోబరు 3 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు జరుగుతాయని తెలిపింది. నవంబర్ 2న ఫలితాలు విడుదల చేస్తారు.

2లో

## చంద్రబాబు దూరదృష్టి కి నిదర్శనం పట్టిసీమ.!

- మంత్రి నిమ్మల రామానాయుడు.
-పట్టిసీమ ద్వారానే కృష్ణా డెల్టాకు త్రాగు, సాగునీరు.
-జగన్ పట్టిసీమను వట్టి సీమ అన్నందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలి.
-ఇబ్రహీంపట్నం ఫెర్రీ ఘాట్ వద్ద గోదావరి జలాలు కృష్ణా నదిలో కలిసే పవిత్ర సంగమానికి జల హారతి ఇచ్చిన మంత్రి, ఎంపీ కేశినేని చిన్నీ మాజీ మంత్రి దేవినేని

## జగన్ కు స్పీడ్ బ్రేకర్లుగా మారిన..
# జనసేన కాంగ్రెస్..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 08:
ఈసారి ఎన్నికల్లో ఓటమి పాలు అయ్యాం, వచ్చేసారికి తప్పకుండా గెలిచి తీరుతామని వైసీపీ నేతలు అయితే ధీమాగా ఉన్నారు. కానీ ఏపీలో రాజకీయం చూస్తే మాత్రం వైసీపీకి ప్రతికూలంగానే ఉంది.అదే సమయంలో టీడీపీకి అనుకూలంగానూ ఉంది. ఈసారి ఎన్నికల్లో 135 ఎమ్మెల్యే సీట్లను టీడీపీ గెలుచుకుంది. ఆ పాటీ పుట్టాక గెలవని అనేక సీట్లను ఈసారి గెలుచుకోవడం విశేషం.ఇక అయిదేళ్ల పాటు చేతిలో ఉన్న అధికారంతో టీడీపీ మరింత బలపడుతుంది. ఆ పార్టీకి లోకేష్ రూపంలో భవిష్యత్తు నాయకుడు కూడా ఉన్నారు. టీడీపీ మరిన్ని సార్లు నిలిచి గెలిచే ధీమాను ఈసారి ఎన్నికలతో సంపాదించుకుంది.
మరో వైపు చూస్తే ఈ రోజుకు టీడీపీ కూటమిలో జనసేన బీజేపీ ఉన్నాయి. కానీ భవిష్యత్తులో ఆ పార్టీలు వేరుగా మారినా ఎదురు నిలిచి పోటీ చేసినా రాజకీయంగా నష్టం అయితే వైసీపీకే అని చెప్పాల్సి ఉంటుంది. ప్రభుత్వం మీద వచ్చే యాంటీ ఇంకెంబెన్సీని విపక్షాలు అలా చీల్చుకుంటే నష్టపోయేది వైసీపీయే అని చెప్పక తప్పదు.ఎన్నికలకు ముందు జనసేన బీజేపీ కలసి పోటీ చేస్తే ప్రభుత్వ వ్యతిరేక ఓట్ల చీలిక తప్పకుండా జరుగుతుంది. అది వైసీపీని అధికారం నుంచి దూరం పెట్టే లాగానే ఉంటుంది అని అంటున్నారు. ఇది రాష్ట్ర స్థాయిలో ఉండే ముఖ చిత్రం అయితే జాతీయ స్థాయిలో మొత్తం మారుతోంది.కాంగ్రెస్ బాగా ఎదుగుతోంది. ఇండియా కూటమి సైతం విస్తరిస్తోంది. ఈ ఎన్నికల్లో తృటిలో తప్పిన అధికారం 2029 నాటికి కచ్చితంగా దక్కే చాన్స్ అయితే ఉంటుంది. 2024 ఎన్నికల్లోనే బీజేపీకి సొంతంగా మెజారిటీని జనాలు ఇవ్వలేదు. పైగా యూపీలో భారీ రాజకీయ మార్పులు సంభవిస్తున్నాయి. ఉత్తరాదిలో కమలానికి వ్యతిరేక పవనాలు వీస్తే కనుక అది కాంగ్రెస్ కే అది పెద్ద అడ్వాంటేజ్ గా మారుతుంది.
అలా చూసుకుంటే 2029 నాటికి దేశమంతా ఇండియా కూటమి అనుకూల ప్రభంజనం వీస్తే అందులో ఏపీ కూడా ఉంటుంది అనడంలో సందేహం లేదు. పూర్తి స్థాయిలో గెలవకపోయినా గణనీయంగా ఏపీలో కాంగ్రెస్ లాభపడినా అది వైసీపీ రాజకీయ అదృష్టాన్ని పూర్తిగా చెరిపివేస్తుందని అంటున్నారు.
ఎందుకంటే వైసీపీ ఓటు బ్యాంక్ ని తిరిగి సాధించినప్పుడే కాంగ్రెస్ ఏపీలో వికసిస్తుంది. అలా జాతీయ స్థాయి పరిణామాలు ఏపీ మీద ప్రసరిస్తే వైసీపీలోనే రాజకీయ ప్రకంపనలు పుట్టడం ఖాయం. ఇలా కాంగ్రెస్ కూటమి అంటే వామపక్షాలు ప్లస్ కాంగ్రెస్ ఒక వైపు పోటీలో ఉంటే మరో వైపు బీజేపీ జనసేన పోటీ చేస్తే వైసీపీ ఒంటరిగా బరిలోకి దిగితే టోటల్ గా టీడీపీకే 2029 ఎన్నికల్లోనూ భారీ అడ్వాంటేజ్ ఉంటుందన్న విశ్లేషణలు ఉన్నాయి.అలా కాదు అని బీజేపీ జనసేన టీడీపీ ఉమ్మడిగా పోటీ చేసి ఇండియా కూటమి వైసీపీ వేరు వేరుగా పోటీ చేసినా ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు భారీగా చీలి అపుడు కూడా టీడీపీ కూటమికే లబ్ధి కలుగుతుంది. సో ఏపీలో ఎవరు బలపడాలని చూసినా ఎవరు వేరుగా వెళ్ళి పోటీ చేసినా అది చివరికి వైసీపీకే దెబ్బ తప్ప టీడీపీకి కాదు అన్నది ఒక కఠినమైన రాజకీయ విశ్లేషణ. అందువల్లనే టీడీపీ బే ఫికర్ గా ఉంటోంది. వైసీపీ మళ్లీ అధికారంలోకి రావాలీ అంటే వేయి సవాళ్ళను దాటుకుని రావాలి. జగన్ తప్ప మరొకరిని చూడమన్న విపరీతమైన ఆరాధనా భావం జనం గుండెల్లో రావాలి. ఆ విధంగా జరుగుతుందా అంటే అయిదేళ్ల నిండు కాలం ముందర ఉంది. వెయిట్ అండ్ సీ.

## పర్యావరణహితంగా
## వేడుకలు... ఉత్సవాలు చేసుకొంటే మేలు.!

-వినాయక చవితికి మట్టి వినాయకులను పూజించేలా ప్రజలకు అవగాహన. -ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ .



అమరావతి **జూలై 08:** ఆంధ్ర ప్రగతి
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖలపై వరుసగా సమీక్షలు చేస్తూ ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధి, అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు నిర్మాణాత్మక సూచనలు, అందుకు అనుగుణంగా ఆదేశాలు ఇస్తున్నారు.ఈ క్రమంలో స్వచ్ఛంద సంస్థలు, నిపుణులు, వివిధ వర్గాల ప్రజల నుంచి పలు సూచనలు, అభిప్రాయాలూ శ్రీ పవన్ కళ్యాణ్ కార్యాలయానికి అందుతున్నాయి. తమ అనుభవాలను తెలియచేస్తూ నివేదికలు పంపిస్తున్నారు. ఆదివారం మంగళగిరిలో శ్రీ పవన్ కళ్యాణ్ నివాసంలో ప్రకృతి వ్యవసాయ నిపుణుడు, పర్యావరణ ప్రేమికుడు శ్రీ విజయ రామ్ కలిశారు. పర్యావరణానికి హాని చేయని విధంగా వస్తువుల వినియోగాన్ని పెంచేందుకు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు అవసరమైన సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన గోవింద భోగ్, రత్న చోడి, మాప్పిల్లై సాంబ తదితర బియ్యం రకాలను చూపించారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా...ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పర్యావరణహితమైన వస్తువుల వాడకాన్ని మన వేడుకలు, ఉత్సవాల్లో వాడితే మేలు కలుగుతుంది. వినాయక చవితి రాబోతుంది. ఈ వేడుకల్లో మట్టి గణపతి ప్రతిమలను పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుంది. జల కాలుష్యాన్ని అరికట్టవచ్చు. మట్టి గణపతికి పూజలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో మట్టితో చేసిన వినాయక విగ్రహాలు పూజించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించాము. అదే విధంగా దేవాలయాల్లో ప్రసాదాలను బటర్ పేపర్ తో చేసిన కవర్లలో అందిస్తున్నారు. బటర్ పేపర్ వినియోగాన్ని తగ్గించాలని పలువురు నిపుణులు సూచించారు. అలాంటి కవర్ల స్థానంలో చిన్నపాటి తాటాకు బుట్టలు, ఆకులతో చేసిన దొన్నెలు వాడితే అవి వ్యర్థాల నిర్వహణ కూడా సులభం. వీటి వినియోగాన్ని పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న ఆలయాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించబోతున్నాము" అన్నారు.

# రాహుల్ కు ఒంటబట్టని భారతీయత జంటవీడని ఇటలీయత

## -వి.హెచ్.పి.రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి

ఆంధ్ర ప్రగతి కర్నూలు జూలై 08: విశ్వ కళ్యాణ కారకమై సనాతన ధార్మిక సంస్కృతిగా సమ భావము, సహకారము విలువలతో శోభిల్లే హైందవ సంస్కృతిని కించపరిచే విధంగా హిందుత్వం అన్నా, హిందూ ధర్మానుసరణీయులన్నా హింసావాదులు అని కించపరిచేలా విపక్ష నేత రాహుల్ గాంధీ పవిత్రమైన పార్లమెంటు సాక్షిగా పేర్కొనటం గర్హనీయమని ఇది వారికి వంట బట్టని భారతీయతను జంట వీడని ఇటలీయతను తెలియజేస్తున్నదని దక్షిణాంధ్రప్రదేశ్ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి నిరసించారు. కర్నూలు పాతపట్నం లోని జమ్మి చెట్టు వద్ద గల శ్రీ లలితా పీఠంలో పీఠం వ్యవస్థాపకులు మేడా సుబ్రహ్మణ్యం స్వామి ఆధ్వర్యంలో నందిరెడ్డి సాయిరెడ్డి అధ్యక్షతన నాలుగవ ధార్మిక సంస్థల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆశీః ప్రసంగం చేసిన అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామీజీ మాట్లాడుతూ "జన్మతః హిందువులమైన మనమందరము హైందవ విలువలతో జీవించటం అత్యంత అవసరమని, అదే విధంగా



హిందూ ధర్మ పరిరక్షణకు , బాలబాలికల్లో హిందుత్వ భావజాల వ్యాప్తి చేయటానికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన దక్షిణాంధ్రప్రదేశ్ విశ్వహిందూ పరిషత్ రాష్ట్రకార్యదర్శి కాకర్ల రాముడు మాట్లాడుతూ "భారతీయత అనేది సర్వోత్కృష్టమైన జీవన విధానమని, భారతీయులుగా జన్మించినందుకు మనం గర్వించాలని, హిందూ సంప్రదాయాలను ఆచరించడం గౌరవించడం మనందరి కర్తవ్యం కావాలని, మన ఉత్సవాలు మన పండుగలు మన ఆచారాలను తప్పక శాస్త్రోక్తంగా ఆచరించాలని, ముఖ్యంగా ఉత్సవ సమయాలలో పాశ్చాత్య సంస్కృతిని ప్రతిబింబించే ఏ విధమైన కార్యక్రమాలు చేపట్టరాదని, వాటి కారణంగా మన సంప్రదాయాలపై ప్రజలకు విశ్వాసం పోయే అవకాశం ఏర్పడుతుందని" ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ గ్రామాన వాడవాడల్లో దేవాలయాలు కేంద్రంగా హిందుత్వ పరిరక్షణకు, మన ఆచార వ్యవహారాల కొనసాగింపుకు తగిన ప్రణాళికా బద్ధమైనటువంటి కృషి అందరూ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని" ఉద్బోధించారు. కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఎనిమిదవ తరం ముని మనవడు శ్రీ నొస్సం వీరంభట్లయ్య స్వామి, చిన్నటేకూరు సద్గురు నాగలింగేశ్వర జీవైక్య మఠం మఠాధిపతులు శ్రీ ఎల్లప్ప స్వామి, జూటూరు గురుసిద్ధ నాగసాయి బ్రహ్మ విద్యాశ్రమం పీఠాధితతులు సద్గురు రామానంద స్వాముల వారు, ఇస్కాన్ సంస్థ కర్నూలు బాధ్యులు శ్రీ రఘునందన్ సేవాదాస్ జీ , గోదాగోకులం వ్యవస్థాపకులు మారం నాగరాజు గుప్త, తెలుగు భాషా వికాస ఉద్యమం వ్యవస్థాపకులు జే.ఎస్.ఆర్.కే. శర్మ ,తరిగొండ వెంగమాంబ సేవాసమితి అధ్యక్షులు పి. నీలిమ, సభ్యులు డాక్టర్ కర్నాటి చంద్రమౌళిని ప్రభృతులు పాల్గొని హిందూ ధర్మ పరిరక్షణకు వారు చేస్తున్న కృషిని మరియు భవిష్యత్తులో సమిష్టిగా అన్ని సంస్థలు చేయవలసినటువంటి కార్యక్రమాలకు కావలసినటువంటి సలహాలు, సూచనలను అందించారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా ప్రముఖ వ్యాఖ్యాత డాక్టర్ తొగట సురేశ్ బాబు వ్యవహరించారు. ఈ సమ్మేళనంలో జిల్లాతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన వందకు పైగా హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపీ టెట్ షెడ్యూల్ విడుదల!

**-రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) షెడ్యూల్ ను ప్రభుత్వం విడుదల చేసింది.**

**-అక్టోబరు 3 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు జరుగుతాయని తెలిపింది. నవంబర్ 2న ఫలితాలు విడుదల చేస్తారు.**

అమరావతి **జూలై 08: ఆంధ్ర ప్రగతి**

మెగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగుల్లో కొత్త ఆశలు చిగురింపజేసిన ప్రభుత్వం అందుకు అనుగుణమైన నిర్ణయాలు చకచకా తీసుకుంటోంది. డీఎస్సీకి ముందు నిర్వహించే టెట్‌కు ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించగా ఆ షెడ్యూల్‌ను ఇప్పుడు సవరించింది. ఆగస్టు 3 వరకు టెట్ దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించింది. అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 20 వరకు పరీక్షలు నిర్వహిస్తారు. నవంబర్ 2న ఫలితాలు విడుదల చేస్తారు.

16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీకి సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం మరోసారి టెట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. జులై 2న టెట్ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు టెట్, డీఎస్సీలకు సన్నద్ధమయ్యేందుకు మరింత గడువు ఇస్తూ ఇటీవల నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో టెట్ షెడ్యూల్‌లో పలు మార్పులతో సోమవారం సవరించిన నోటిఫికేషన్ విడుదల చేసింది. పాత నోటిఫికేషన్ ప్రకారం ఆగస్టు 5 నుంచి 20వరకు టెట్ పరీక్షలు జరగాల్సి ఉండగా వాటిని అక్టోబర్ 3 నుంచి 20 వరకు నిర్వహించాలని నిర్ణయించింది. డీఎస్సీలో టెట్‌కు 20శాతం వెయిటేజీ ఉన్న విషయం తెలిసిందే.

ఏపీ టెట్ సిలబస్ గురించి అపోహలు వద్దని విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ సూచించారు. టెట్ నోటిఫికేషన్, ఇన్ఫర్మేషన్ బులిటెన్, షెడ్యూల్, సిలబస్ వివరాలు వెబ్?సైట్?లో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 2024 టెట్ సిలబస్ ఆధారంగా పరీక్షకు అభ్యర్థులు సన్నద్ధం కావాలి పేర్కొన్నారు. పాత సిలబస్ ఆన్‌లైన్‌లో ఉంచినట్లుగా జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, అభ్యర్థులు ఎలాంటి అపోహలు పడొద్దన్నారు. ఫిబ్రవరిలో నిర్వహించిన టెట్ సిలబస్‌నే ప్రస్తుత టెట్‌కు కూడా నిర్ధారించామని, అందువలన దానిని వెబ్?సైట్?లో అభ్యర్థులకు అందుబాటులో ఉంచామని అన్నారు. ఈ సిలబస్ ఆధారంగానే అభ్యర్థులు టెట్?కు సన్నద్ధం కావాలని సూచిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు.

## అమరావతి రక్షణకు చంద్రబాబు పక్కా ప్లాన్..!

(మొదటి పేజి తరువాయి)

చంద్రబాబు ప్రభుత్వం. ఇప్పటికే సీఆర్‌డీఏ చట్టంతో రాజధాని ప్రణాళికలను సమర్థంగా తయారుచేసిన ప్రభుత్వం%ౌ%. రాజధాని తరలింపు అనే ఆలోచన భవిష్యత్‌లో కూడా ఎవరికీ రాకుండా ఉండేలా%ౌ% రాష్ట్రానికి అమరావతి ఒక్కటే ఏకైక రాజధానిగా ఉండేలా చట్టం తేవాలని భావిస్తున్నారు. ఇందుకోసం అమరావతి పరిరక్షణ చట్టం చేయాలని భావిస్తున్నారు సీఎం చంద్రబాబు%ౌ% ఢిల్లీ టూర్‌లో ఉన్న చంద్రబాబు%ౌ%. ప్రధాని మోదీతో ఇప్పటికే తన ఆలోచనలు పంచుకున్నట్లు సమాచారం. ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన అమరావతి%ౌ% దశ, దిశ మారాలంటే అమరావతి చట్టం చేయడం ఒక్కటే మార్గమని భావిస్తున్నారు చంద్రబాబు.

**అమరావతి రక్షణకు చంద్రబాబు పావులు..**

ఇక ఇప్పుడు చంద్రబాబు ఇచ్చే భరోసాతో ఆయా సంస్థలు మళ్లీ వద్దాం అనుకున్నా%ౌ% భవిష్యత్‌లో అమరావతిపై ఎలాంటి వివాదం తలెత్తకుండా%ౌ% అమరావతి మాత్రమే రాజధానిగా ఉంటుందని వారికి అభయం ఇచ్చేలా చట్టం చేయాలని భావిస్తున్నారు చంద్రబాబు. మరోవైపు వైసీపీ నేతలు ఇప్పటికీ అమరావతిని వ్యతిరేకిస్తుండటం వల్ల ప్రభుత్వం మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని భావిస్తోంది. రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయిందనే కారణంతోనే ప్రజలు తమను తిరస్కరించారన్న విషయాన్ని గ్రహించని వైసీపీ నేతలు ఇప్పటికీ మూడు రాజధానులకు అనుకూలంగా ప్రకటనలు చేయడం రాజధాని వాసులతోపాటు, చంద్రబాబును ఆందోళనకు గురిచేస్తోంది. వైసీపీ సీనియర్ నేత బొత్స, మాజీ మంత్రి ఆదిమూలపు సురేశ్ వంటివారు అమరావతి వ్యతిరేక ప్రకటనలు చేస్తున్నారు. ఇప్పటికీ వైసీపీ స్టాండ్ మారనందున రాజధాని చట్టంతోనే అమరావతికి రక్షణ కల్పించాలనే గట్టి నిర్ణయం తీసుకునేలా చంద్రబాబు పావులు కదుపుతున్నారు.

# చంద్రబాబు దూరదృష్టి కి నిదర్శనం పట్టిసీమ.!



చంద్రబాబు నాయుడు దీక్ష దక్షత, దూర దృష్టికి నిదర్శనం పట్టిసీమ అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. నేడు పట్టిసీమ ద్వారా అందే గోదావరి జలాలే కృష్ణా డెల్టాకు త్రాగు సాగునీరుగా అందుతున్నాయన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం ఫెర్రీ ఘాట్ వద్ద గోదావరి జలాలు కృష్ణాలో కలిసే పవిత్ర సంగమానికి ఎంపీ కేశినేని నాని, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు లతో కలిసి మంత్రి రామానాయుడు పూజ నిర్వహించి జలహారతిని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆనాడు తెలుగుజాతి బిడ్డ కే ఎల్ రావు రాష్ట్రాన్ని కరువు కాటకాలు, దుర్భిక్షం నుంచి కాపాడుకోవాలంటే నదుల అనుసంధానం ద్వారానే సాధ్యమని తెలిపారని, ఆ కలలు పట్టిసీమ ద్వారా గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం ద్వారా నిజం చేసింది చంద్రబాబేనన్నారు. గత ఐదు రోజుల కిందట 17 పంపులు ద్వారా పట్టిసీమకు విడుదల చేసిన గోదావరి జలాలు పోలవరం కుడి కాలువ ద్వారా కృష్ణ డెల్టాకు ఇప్పటివరకు 6,100 క్యూసెక్కుల నీరు చేరిందని మంత్రి రామానాయుడు తెలిపారు. మరో 8 పంపులను దశలవారీగా విడుదల చేస్తామని మొత్తంగా 24 పంపుల ద్వారా 8వేల క్యూసెక్కుల నీరు చేరుతుందన్నారు. ఈ నీరు కృష్ణ డెల్టా లోని 30 లక్షల మంది ప్రజలకు త్రాగు, 10 లక్షలకు పైగా ఆయకట్టుకు సాగుకు ఆధారమన్నారు. కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు అందడం వలన శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వచ్చే నీరు రాయలసీమకు పంపే అవకాశం కలుగుతుందని మంత్రి రామానాయుడు తెలిపారు. ఇటువంటి పట్టిసీమను అసెంబ్లీలో ఒట్టి సీమ అన్న జగన్ ప్రజలకు, తెలుగుజాతికి క్షమాపణ చెప్పాలని, ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లో ఉండే అర్హత లేదన్నారు. పురుషోత్తపట్నం ద్వారా ఏలేరు రిజర్వాయర్ కు అందే గోదావరి జలాలు విశాఖ స్టీల్ ప్లాంట్ తో పాటు విశాఖ ప్రజలకు తాగునీరుగా అందుతుందన్నారు. ప్రతి ఏటా వృధా అవుతున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకునే పోలవరం ప్రాజెక్టు నాలుగైదు సంవత్సరాలు ఆలస్యం అవుతుందనే దూర దృష్టితోనే చంద్రబాబు పట్టిసీమ, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాలను నిర్మాణం చేశారన్నారు. ఆనాడు పట్టిసీమ పథకమునకు 1300 కోట్లు వెచ్చిస్తే కృష్ణా డెల్టా లోని 30 లక్షల ఎకరాలకు అందిన సాగునీటి ద్వారా 50 వేల కోట్లు వరకు రైతులకు ఆదాయం సమకూరిందని మంత్రి రామానాయుడు తెలిపారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో పట్టిసీమను నిర్లక్ష్యం చేశారని మంత్రి రామానాయుడు తెలిపారు. జగన్ రాజకీయాలు, ఎన్నికల స్వార్థంతో ఎప్పుడు పులిచింతల రిజర్వాయర్ లో 30 నుంచి 35 టీఎంసీలు నిల్వ ఉండే నీరు నేడు అర టీఎంసీ కూడా లేదని మంత్రి రామానాయుడు తెలిపారు. సమావేశంలో ఎంపీ కేశినేని చిన్నీ, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, గుడివాడ ఎమ్మెల్యే వెలింగడ్ల రాము, సంబంధిత శాఖ అధికారులతో పాటు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజమే మాలక్ష్యం.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 08: మిమ్మల్ని కలవడం నాకు చాలా సంతోషంగా ఉంది, మీరంతా ఛాంపియన్స్ ... హ్యాట్సాఫ్. జాతీయస్థాయిలో పేరున్న ఐఐటి, ఎన్ఐటి ల్లో సీటు కొట్టడం అంత ఈజీ కాదు. దేవుడు పెట్టిన అన్ని పరీక్షల్లోనూ మీరు విజయం సాధించారు. ఇక మీకు తిరుగులేదని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంత్రి లోకేష్ చొరవతో జిఓ 225 విడుదల కారణంగా జాతీయస్థాయి విద్యాసంస్థలైన ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి వంటి విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన 25మంది విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపేందుకు ఉండవల్లి నివాసానికి విచ్చేశారు. విద్యార్థులను పేరుపేరునా అభినందించిన మంత్రి లోకేష్ వారందరికీ స్వంత ఖర్చుతో ల్యాప్ ట్యాప్ లను బహుకరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... దివ్యాంగ విద్యార్థుల సమస్య దృష్టికి వచ్చిన వెంటనే ఇంత స్పీడ్ గా పనిచేసిన అధికారులందరినీ పేరుపేరునా అభినందనలు. ఏడాదికి 5లక్షల ఉద్యోగాలు కల్పించడం, తద్వారా పేదరికం లేని ఆంధ్రరాష్ట్రం మాలక్ష్యం. కెజి నుంచి పిజివరకు విద్యలో సంస్కరణలు తీసుకురావాలన్నది మా ధ్యేయం. సింపుల్ గవర్నమెంట్ %-% ఎఫెక్టివ్ గవర్నెన్స్ మా విధానం. దానికి ఒక మీరంతా ఉదాహరణ. మీలో ఉన్న పృథ్వి నాకు ఒక వాట్సప్ మెసేజ్ పెట్టాడు. ఎలిజిబిలిటీ ఉన్నా చిన్న టెక్నీకల్ సమస్య వలన ఐఐటి, ఎన్ఐటి ల్లో అడ్మిషన్ రిజెక్ట్ చేస్తున్నారు అని మెసేజ్ చేసాడు. సబ్జెక్ట్ నాకు కూడా కొత్త... ఇప్పుడిప్పుడే నేర్చుకుంటున్నాను. వెంటనే మా అధికారులను పిలిచి ఈ సమస్య గురించి వివరాలు అడిగి తెలుసుకున్నాను. మీరు ఏం చేస్తారో తెలియదు ఒక్క విద్యార్థి కి కూడా అన్యాయం జరగకూడదు అని చెప్పాను. మా వాళ్ళు జెఈఈ అధికారులతో సంప్రదింపులు చేసారు. ప్రత్యేక జిఓ తీసుకురావాలి అని చెప్పారు. ఒక్క క్షణం ఆలస్యం లేకుండా జిఓ ఇచ్చాం. 25 మందికి ఐఐటి, ఎన్ఐటిల్లో అడ్మిషన్ వచ్చింది. ఇటువంటి సమస్య మళ్లీ రాకుండా శాశ్వత పరిష్కారం చూడాలని మా అధికారులకు చెప్పాను.

నేను విద్యా శాఖ తీసుకుంటున్నా అంటే మిత్రులు భయపెట్టారు. ఎన్నో సమస్యలు, ఇబ్బందులు ఉన్నాయి.. అలాంటి శాఖ తీసుకుంటే నువ్వు ఇబ్బంది పడతావు అని చెప్పారు. వాళ్లు నా మంచి కోరే చెప్పారు. కానీ నాకు ఛాలెంజ్ అంటే ఇష్టం. 2019లో మంగళగిరిలో ఓడిపోయా, గెలవాలనే పట్టుదలతో పనిచేశా. కాంప్లిగేటెడ్ శాఖ ఎందుకని మిత్రులు సలహా ఇచ్చారు. స్టాన్ఫోర్డ్ లో చదువుకున్న నేను విద్యా శాఖ తీసుకోవడానికి భయపడితే ఇక ఎవరు తీసుకుంటారు? ఒక ఛాలెంజ్ గా తీసుకొని పనిచేస్తున్నా. వచ్చే ఏడాదిలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలు పరిష్కారం టార్గెట్ గా పెట్టుకొని పనిచేస్తున్నా. యువత ఎదుర్కొంటున్న సమస్యలను పాదయాత్రలో తెలుసుకున్నా. వారికి అండగా నిలిచేందుకే విద్యాశాఖ తీసుకున్నా.

ఇక్కడ ఉన్న మీ 25 మంది నాకు ఇన్స్పిరేషన్. నేను విద్యా శాఖ తీసుకున్నందుకు గర్వంగా ఫీల్ అవుతున్నాను. మీకు జిఓ ఇచ్చి 25 మందికి సీట్లు వచ్చాయి అని తెలిసిన రోజు హ్యాపీగా నిద్రపోయా. ఆ రోజు వరకూ ఈ సమస్య ఎలా పరిష్కారం చెయ్యాలి అని నా మైండ్ పనిచేస్తూ ఉంది. చదువు కు ఉన్న గొప్పతనం నాకు బాగా తెలుసు. ఇంట్లో ఒక్కరు బాగా చదువుకొని మంచి ఉద్యోగంలోకి వెళ్తే ఆ తరువాత తారలు అన్ని అదే ఫాలో అవుతారు. ఆల్ ది బెస్ట్ మిమ్మల్ని చూసి ఎంతోమంది ఇన్స్పైర్ అవుతారు. మీకు ఏ సహాయం కావాలన్నా, మీకు గైడెన్స్ కావాలన్నా ఒక అన్న గా సహాయం చేస్తా. మీకు అందుబాటులో ఉంటా, ఏ ఇబ్బంది వచ్చినా ఒక్క వాట్సప్ మెసేజ్ పెడితే చాలు, వెంటనే స్పందిస్తా.ఒక్క ఏడాది లో దేశం మొత్తం ఎపి వైపు చూసేలా పనిచేస్తాం, పెట్టుబడులు తెస్తాం, ఉద్యోగాలిస్తాం, దేశంలో ఎపిని ముందువరుసలో నిలుపుతామని మంత్రి లోకేష్ అన్నారు. నేను అమెరికాలో చదువుకున్నా, ఐఐటి, ఎన్ఐటిలో చదవాలన్నది నా కలగా ఉండేది. చదువు పూర్తయ్యాక భారత్ లో వ్యాపారం చేయగలరా అని నా మిత్రులు అన్నారు, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యం. వృద్ధిలోకి వచ్చాక మీరు మరో 10మంది జీవితాల్లో మార్పు తీసుకురండి. ఇంకా మరికొందరికి సమస్య ఉందని తెలిసింది. వారికి కూడా సాయం చేస్తాం. వెనుకాడేది లేదు.పృథ్వీ సత్యదేవ్ గత నెల 22న మెసేజ్ పెట్టిన వెంటనే కార్యదర్శి నుంచి అధికారులందరినీ అలర్ట్ చేశాను. నా బిడ్డకు అనారోగ్యంవస్తే ఎంత కంగారు పడతానో మీ బాధను కూడా అలాగే భావించాను. బటన్ నొక్కితే దివ్యాంగుల సర్టిఫికెట్లు నేరుగా వచ్చేలా ఆరునెలల్లో ప్రక్షాళన చేస్తాం. ఫీజు రీఎంబర్స్ మెంట్ వంటివి కూడా టైమ్ ప్రకారం వచ్చేలా చూస్తాం. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు బలోపేతం చేయాలి, గత ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 50వేలమంది తగ్గిపోయారు. మీ అందరి ఆశీస్సులతో అయిదేళ్లలో స్కూళ్లలో సమస్యలన్నీ పరిష్కరిస్తాం. మీ తల్లిదండ్రులు గర్వపడేవిధంగా మంచిగా చదువుకోండి. నాకుదేవుడు అవకాశం ఇచ్చాడు, సాయం చేశాను. మీకు కూడా సాయం చేసే అవకాశం వచ్చినపుడు సాయపడండి.

పేదరికం లేని సమాజమే మా లక్ష్యం

ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చుపేదరికం నుంచి ప్రజలను శాశ్వతంగా బయటకు తేవాలన్నదే మా ధ్యేయం. ఇది ప్రజల ప్రభుత్వం, మేమంతా ప్రజలకు అందుబాటులో ఉండి జవాబుదారీ తనం ఉండాలి. స్టాన్ ఫోర్డ్ లో సీటు వచ్చినరోజు అమ్మ ముఖంలో చిరునవ్వు ఎప్పటికీ మర్చిపోలేను. ఇప్పుడు అలాగే మీ తల్లిదండ్రులు కూడా అంతే ఆనందంలో ఉన్నారు. మా శాఖలో అంతా గందరగోళంగా ఉంది, ఇప్పుడిప్పుడే అధ్యయనం చేస్తున్నా. సంక్షేమంతోపాటు విద్యతో పేదరికం నుంచి దూరంచేయడమే లక్ష్యంగా పనిచేస్తాం. కెజి టు పిజి విద్యలో సమూల మార్పులు తెస్తాం.మీరంతా చదువు పూర్తయ్యాక మళ్లీ అమరావతివచ్చి సేవలందించాలి, ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాది. రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం, ఆ దిశగా పనిచేస్తాం. నాకు దేవుడు అవకాశం ఇచ్చాడు, మీకు సాయం చేశా, అది మీరు మర్చిపోవద్దు. మీవద్దకు వచ్చి ఎవరైనా సాయం అడిగితే చేతనైనంత సాయం చేయండి. విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, నిధి మీనాలకు లోకేష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అభివృద్ధికి అడ్డొస్తే తొక్కుతా..

## బైరెడ్డి శబరి వ్యక్తి కాదు శక్తి.!

-మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సంచలనం వ్యాఖ్యలు.

- నంద్యాల పార్లమెంట్ అభివృద్దే లక్ష్యం.
- సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు, ప్రజాసేవ చేసేందుకే వచ్చాం.
- నా బిడ్డను మీ చేతుల్లో పెడుతున్న శబరికి అండగా నిలువండి.
- విజనరీ నేతలు ప్రధాని నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబు.
- కాటసాని రౌడీ రాజకీయం చేస్తే గుండుకొట్టించి సున్నం బొట్లు పెట్టి ఊరేగిస్తా.
- నందికొట్కూరులో మా పార్టీ వల్లే కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారు వారికి ప్రజలే గుణపాఠం చెబుతారు.
- పసుపుమయమైన నందికొట్కూరు.
- నంద్యాల ఎం. పి. డా. బైరెడ్డి శబరికి అపూర్వ ఘన స్వాగతం.
- జై బైరెడ్డి నినాధాలతో మారుమ్రోగిన నందికొట్కూరు.
- బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎంపి బైరెడ్డి శబరిలపై పూలవర్షం.





**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జులై 08:**

అభివృద్ధికి ఎవరు అడ్డుగా నిలిచినా తొక్కుకుంటూ ముందుకు సాగుతామని, నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్దే లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు.నంద్యాల పార్లమెంట్ సభ్యురాలుగా ఘన విజయం సాధించి తొలిసారి సొంత గడ్డ నందికొట్కూరుకు వచ్చిన డా. బైరెడ్డి శబరికి అపూర్వ ఘన స్వాగతం లభించింది.

సోమవారం నందికొట్కూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బైరెడ్డి కాంప్లెక్స్ కు ఎంపి డా. బైరెడ్డి శబరి చేరుకోగానే వేలాది మంది టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులు ఎదురేగి భారీ గజమాలతో స్వాగతం పలికి సత్కరించారు.బైరెడ్డి కాంప్లెక్స్ లోని టీడీపీ కార్యాలయం నుంచి ఓపెన్ టాప్ వాహనంపై మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎంపి డా. బైరెడ్డి శబరి, బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు . కాకరవాడ చిన్న వెంకటస్వామి తదితరులు వేలాదిగా తరలివచ్చిన అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు.

డప్పు వాయిద్యాలు, మేళా తాళాలు, భజనలు, వివిధ వేషాధారణ నృత్యాల ఆనందోత్సవాల పండుగ వాతావరణం మధ్య కేజీ రోడ్డు గుండా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం సెంటర్ కు చేరుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి శబరి ల భారీ కటౌట్లు, బ్యానర్లు, ప్లెక్సీ లతో నందికొట్కూరు పట్టణం పసుపు మాయం అయింది.

పటేల్ సెంటర్ లో జరిగిన బహిరంగసభలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శబరి విజయానికి కృషి చేసిన మీ అందరికి పేరు పేరునా ధన్యవాదములు అన్నారు. శబరి వ్యక్తి కాదు శక్తి అని ఇటీవల పార్లమెంట్ వేదిక ద్వారా నిరూపణ అయిందన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో కొందరు చిల్లర రాజకీయాలు మొదలుపెట్టారు, వారికీ ప్రజలే గుణపాఠం చెబుతారని బైరెడ్డి స్పష్టం చేశారు. తనపైన, తన కూతురు శబరిపై చంద్రబాబుకు లేనిపోని అవాస్తవాలు చెప్పారని, అది లెక్క చేయకుండా శబరికి నంద్యాలఎంపీ టిక్కెట్ ఇచ్చారని, మీ అందరి దీవెనలతో శబరి ఎంపి గా విజయం సాధించారన్నారు. మీ కష్టాలు తొలగించేందుకు శబరి పనిచేస్తుందని బైరెడ్డి హామీ ఇచ్చారు. అభివృద్ధికి సహకరించండి, అవినీతికి పాల్పడితే, ప్రజలను పిడిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేదిలేదని, తాట తీస్తానని బైరెడ్డి హెచ్చరించ్చారు. జై తెలుగుదేశం, జై ఎన్టీర్, జై చంద్రబాబు అంటూ బైరెడ్డి నినదించడంతో ఒక్కసారిగా వేలాది గొంతులు కలిసి నినాదాలు చేయడంతో కేజీ రోడ్డు దద్దరిలింది. ఎవరికీ భయపడవద్దు మీకు ఏ కష్టం వచ్చినా మీ బైరెడ్డి ఉన్నాడని మరువవద్దు అని భరోసా ఇచ్చారు.నంద్యాలఎంపీ డా. బైరెడ్డి శబరి మాట్లాడుతూ దేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడా చూడని, చేయని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వృద్ధులకు, వితంతు, వంటరి మహిళలకు రూ.4 వేలు, దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు పెంచి ఉద్యోగుల నెల జీతం లా వారి ఇంటి వద్దకే పింఛన్ అందించిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానికే దక్కిందన్నారు.తన విజయానికి కృషి చేసిన పార్లమెంట్ పరిధిలోని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదములు అని శబరి అన్నారు. మీ సేవకురాలిగా పార్లమెంట్ పరిధిలో పనిచేస్తానని శబరి హామీ ఇచ్చారు.

అనంతరం భారీ ర్యాలీగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఇంటికి వెళ్ళగా ఎంపీ గా విజయం సాధించి తొలిసారి పుట్టింటికి వచ్చిన బైరెడ్డి శబరికి మహిళలు దిష్టి తీసి, హారతి పట్టి ఆడపడుచును ఇంట్లో కి ఆహ్వానించారు.

## స్కిమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి రాజకీయ వేదింపులను అరికట్టాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 08:

రాష్ట్రంలో ఇటీవల అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం స్కీమ్ వర్కర్ల సమస్యలపై దృష్టి సారించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించాలని రాజకీయ వేధింపులను అరికట్టాలని కోరుతూ, సెంట్రల్ వేర్హౌస్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల కు పని కల్పించేలా చర్యలు చేపట్టాలని గోపవరం గోడౌన్ కు బియ్యం తరలింపును ఆపి సెంట్రల్ వేర్ హౌస్ లోనే నిల్వ ఉంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నంద్యాల ఎమ్మెల్యే , న్యాయ శాఖ , మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం, వివోఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు, సెంట్రల్ వేర్ హౌస్ కార్మికులంతా కలిసి సమస్యలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వి. యేసురత్నం, ఏ నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు తోట.మద్దులు, కే. మహమ్మద్ గౌస్, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, వివో ఏరాష్ట్ర కోశాధికారి తిరుపతయ్య , అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం నిర్మలమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ అర్బన్ అధ్యక్షురాలు శివమ్మ లతోపాటు ఆయా రంగాల జిల్లా నాయకురాళ్ళు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బ్రాంజ్ మెడల్ సాధించిన

### పోలీసు రహమతుల్లా ను అభినందించిన జిల్లా ఎస్పీ.

**9 వ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ 2024-25 లో తైక్వాండో విభాగంలో బ్రాంజ్ మెడల్ సాదించిన నంద్యాల పోలీసు ఎస్.ఫరాహతుల్లా...**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 08:

అస్సాంలోని గౌహతి పట్టణంలో 9 వ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్-2024-25 జాతీయస్థాయి క్రీడ పోటీలు జూన్ 24 నుండి 30వ తేదీ వరకు జరిగాయి.ఇందులో పురుషుల కరాటే, పెన్కాక్సిలాట్ తైక్వాండో మొదలగు వివిధ విభాగాల్లో జాతీయస్థాయి క్రీడ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తరపున 16 మంది పాల్గొనడం జరిగింది.ఇందులో నంద్యాల జిల్లా నంద్యాల మూడవ పట్టణ టౌన్ పోలీసు స్టేషన్ నుండి ఎస్.ఫరాహతుల్లా తైక్వాండో విభాగం నందు పాల్గొని బ్రాంజ్ మెడల్ సాదించడం జరిగింది.నేడు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ని కలువగా ఎస్పీ జిల్లా పోలీసు శాఖ తరుపున అభినందిస్తు ప్రశంసాపత్రం మరియు క్యాష్ రివార్డును అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఎస్పీసీసీ నాగరాజు,నంద్యాల %×××% టౌన్ ఇన్స్పెక్టర్ నరసింహులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా కలెక్టర్ ను కలిసిన రెడ్ క్రాస్ ప్రతినిధులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 08:

నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారిని సోమవారం సాయంత్రం రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ నాయకులు కలిశారు. సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ మారుతి కుమార్, డిస్టిక్ కోపరేటివ్ అధికారి, రెడ్ క్రాస్ జిల్లా జనరల్ సెక్రెటరి వెంకటసుబ్బయ్య, ట్రెజరర్ నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు ఉస్మాన్ భాష, చైతన్య, మద్దిలేటి డిఎఫ్ఓ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీని అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ విస్తృతంగా సేవలు అందించాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారిని శాలువా, బొకే, మెమొంటుతో సొసైటీ నాయకులు ఘనంగా సత్కరించారు.

## విద్యార్ధినిని చితకబాదిన

### చాపిరేవుల టీచర్ ప్రమీల ను సస్పెండ్ చేయాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 08:

నంద్యాల జిల్లా చాపిరేవుల గ్రామం నందు గల ఎంపీపీ మోడల్ ఎలిమెంటరీ స్కూల్ లో విద్యార్థినిని చితకబాదిన ఉపాధ్యాయురాలు ప్రమీలను సస్పెండ్ చేయాలని చెప్పి జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్. రియాజ్,రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామినేని రాజనాయుడు ప్రజా సంఘాల వేదిక జిల్లా నాయకులు దేవ దత్తు,విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.దివాకర్ మాట్లాడుతూ.. చాపిరేవుల గ్రామం ఎంపీపీ స్కూల్ నందు 5 వ తరగతి చదివే విద్యార్థిని గత శుక్రవారం మధ్యాహ్నం చిన్న అల్లరి చేసినందన్న నెపంతో విచక్షణ కోల్పోయిన ఉపాధ్యాయిని విద్యార్థినిని వాతలు వచ్చే విధంగా (తొడలపై , చేతులపైకర్రతో కొడుతూ,వీపుపై పిడిగుద్దులులతో) కొట్టి క్రూరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయురాలు ప్రమీలను సస్పెండ్ చేయాలని అదేవిధంగా ఆ ఉపాధ్యాయురాలికి వత్తాసు పలుకుతూ విద్యార్థినికి టేబుల్ తగిలిందని,టీచర్ ప్రమీల గారిది అస్సలు తప్పులేదని, టీచర్ బెత్తానికి ఆ విద్యార్థినినే బయపడి కిందపడి కుర్చీలు తగిలి దెబ్బలు తగిలించుకుందని ఉపాధ్యాయరాలు ప్రమిలకు వత్తాసు పలుకుతున్న చాపిరేవుల ఎంపీపీ స్కూల్ హెచ్ఎం మహాలక్ష్మి పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.జిల్లా విద్యా శాఖ అధికారులు విద్యార్థినిని చితకబాదిన టీచర్ ప్రమిలపై మరియు టీచర్ కు వత్తాసు పలుకుతున్న హెచ్ఎం మహాలక్ష్మి పై చర్యలు తీసుకోకపోతే విద్యార్థులతో కలుపుకుని స్కూల్ ఎదుట ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు.

## జిల్లా పోలీసు “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ” కార్యక్రమానికి 89 ఫిర్యాదులు

-విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయం చేస్తాం.

-జిల్లా ఎస్పీకె.రఘువీర్ రెడ్డి




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 08:

నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఫిర్యాదిదారుల నుంచి 89 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ గారు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ” కార్యాక్రమంలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్దలు మొదలగునవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర, ,సూర్యమౌళి ,ఎస్పీ సీసీ నాగరాజు, పాల్గొన్నారు.

## పోలవరం నిర్మాణానికి ఎన్డీఏ కట్టుబడి ఉంది : మంత్రి సత్యకుమార్



**ఆంధ్ర ప్రగతి హైదరాబాద్ జులై 08:**

పోలవరం నిర్మాణానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సత్యకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ రాజమండ్రిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..

ఐదేళ్లు పరిపాలించిన వైసీపీ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసిందని ఫైర్ అయ్యారు. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి విడుదల చేసిన నిధులను భారీ ఎత్తున మళ్లించారని ఆరోపించారు. రాష్ట్రానికి అమరావతి రాజధానిగా ఉండాలనే ప్రతిపాదనకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పోలవరం డయాఫ్రం వాల్ పూర్తిగా దెబ్బతిన్నదని కామెంట్ చేశారు. దానిని సరిచేసేందుకే నిపుణుల అభిప్రాయం తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

# బైక్ పై ప్రయాణించే ప్రతిసారి హెల్మెట్ ధరించడం తప్పనిసరి

## -హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యం చేరండి.

### -వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. -జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 08:
నంద్యాల జిల్లా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న వాటిలో ఎక్కువగా ద్విచక్ర వాహనాల పై ప్రయాణిస్తున్న వారే ఎక్కువగా అతివేగం మరియు అజాగ్రత వలన ,రోడ్డు భద్రత ,ట్రాఫిక్ నిభందంలు పాటించక ముఖ్యంగా హెల్మెట్ దరించక పోవడం వలన ప్రమాదాలకు గురౌతు ప్రాణాలు కోల్పోతున్నారు.

గత నెల 26-06-2024 న తాండావ .యోగేష్ %ఎ/రా% స్టేట్ ఒఫ్ ఏ. పి హై కోర్ట్ ఉత్తర్వుల మేరకు ఇకపై ద్విచక్ర వాహనదారులు వాహనంను నడుపు నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని గౌరవ హై కోర్ట్ చీఫ్ జస్టీష్ ధర్మాసనం ఆదేశాలు జారీచేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోర్టుకు సమర్పించిన యాక్షిడెంట్ డేటా ఆదారంగా ఏపీ లో 3703 కేసులలో 3042 మంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలలో చనిపోయారని వీరందరూ కేవలం హెల్మెట్ దరించకపోవడం వలన ఇంతమంది పౌరులు చనిపోయారని దిగ్బ్రంతి వ్యక్తం చేశారు.

విజయవాడ లాంటి పెద్ద పట్టణాలలో సీసీ ఫుటేజ్ ద్వారా వాహనాల రద్దీని గౌరవ హైకోర్ట్ వారు పరిశీలన చేయగా చాలా తక్కువ మంది హెల్మెట్ ను వాడుతున్నారని అభిప్రాయం వ్యక్తంచేశారు.కావున ఇకపై ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని పోలీసు మరియు రవాణా శాఖను ఆదేశిస్తు నిభందనలను కఠినంగా అమలు చేయాలని ఆదేశాలు జారీచేయడం జరిగింది.

స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ వారు జూలై 04-07-2024 నుండి 31-07-2024 వరకు పోలీసులు,రవాణా శాఖ అదికారులు,లాయర్లు,స్వచ్చంద సంస్థలు ప్రజలకు హెల్మెట్ వాడటంవలన కలుగు ప్రయోజనాలను వారికి తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు లీగల్ సర్వీస్ స్టేట్ అథారిటీ పర్యవేక్షించాలి .

పోలీసు ,రవాణా అదికారులు హెల్మెట్ ధారణపై ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మరియు అన్నీ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేసి అవగాహన కల్పించాలని ఆదేశించారు.

నంద్యాల జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ ఎస్ హెచ్ ఓ లకు ఇన్స్పెక్టర్ లు , డి.ఎస్.పి లు కోర్టు ఆదేశాలను తప్పక పాటించి నిర్భంద హెల్మెట్ దారణ అమలు చెయ్యలని ,ప్రజలలో అవగాహన కల్పించాలని ఉత్తర్వులు జారీచేయడం జరిగింది.నంద్యాల జిల్లా పోలీసు అదికారులు వారి సిబ్బందితోపాటు ట్రాఫిక్ నియంత్రణకు ,రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లాలో పోలీసు అధికారులు స్కూల్ మరియు కాలేజీలలో,పబ్లిక్ ప్రదేశాలలో ఆటొ స్టాండ్ లవద్ద ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేస్తూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకొని దాన్ని కంట్రోల్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.కానీ కొంతమంది ట్రాఫిక్ నిభందంలు పాటించకుండా ప్రమాదాలకు గురౌతున్నరు.హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చుని తెలిసినా, చాలా మంది అలసత్వాన్ని ప్రదర్శిస్తూ ఉంటారు. హెల్మెట్లు లేకుండానే రోడ్లు మీద బైక్లు నడుపుతూ ఉంటారు.వారిపై పోలీసులు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారు. ద్విచక్ర వాహనంలో వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ దరించాలి మరియు అతివేగంగా అజాగ్రత్తగా వెళ్లకుండా మీరు వెళ్లవలసిన సమయం కంటే 30 నిమిషాలు ముందుగానే బయలుదేరి అతివేగంగా వెళ్లకుండా రోడ్డు నిబంధనలు పాటించాలని తెలియజేశారు. మీరు చేసే ఒక చిన్న తప్పిదం వల్ల ప్రమాదం సంభవించి మీరు మాత్రమే కాకుండా అవతలి వ్యక్తి కూడా తీవ్రంగా గాయపడడం లేదా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి బైక్ పై ప్రయాణించే ప్రతిసారి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని లేనియెడల పోలీసులు భారీగా ఫైన్ విధించడంతోపాటు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ లకు, ఇన్స్పెక్టర్ లు, డి.ఎస్.పి లు కోర్టు ఆదేశాలను తప్పక పాటించి నిర్భంద హెల్మెట్ దారణ అమలు చెయ్యలని ,ప్రజలలో అవగాహన కల్పించాలని ఉత్తర్వులు జారీచేయడం జరిగింది.

హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడుపుతూ, ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. బైక్ పై ప్రయాణిస్తున్నప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరి. కేవలం మోటార్ వాహన చట్టంలోని నిబంధనల కోసమో లేక పోలీసులు వేసే జరిమానా నుంచి తప్పించుకోవటం కోసమో హెల్మెట్‌ను ధరించడం కాకుండా మన భద్రత కోసం, మనపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల కోసం హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించండి .ప్రమాదాలలో బండి నడుపుతున్న వ్యక్తితో పాటు కొన్నిసార్లు రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్లే పాదచారులు కూడా మీరు చేసే తప్పిదం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు.కావున జిల్లా ప్రజలు ద్విచక్ర వాహనాలలో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి.ఇది మీ సంక్షేమం కొరకు తీసుకునే చర్యలో భాగంగా గుర్తించాలని తెలియజేశారు. హెల్మెట్ దరించకపోవడం వలన ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆదేశించారు.

## ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఘనంగా వైఎస్ఆర్ 75 వ జయంతి వేడుకలు



ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జులై 08:
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కీర్తి గడించిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలు..ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ మాజీ మంత్రివర్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి (నాని) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు మధ్య ఈ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగాఆళ్లగడ్డ పట్టణంలో స్థానిక వైసీపీ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ శుభ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం వైఎస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పని చేసింది. ఐదేళ్ల మూడు నెలలే, ఆ కొద్ది కాలంలోనే మనసుండాలి కానీ ప్రజలు ఎంతో మేలు చేయవచ్చని చేతుల్లో చూపించారు. వ్యవసాయ రంగానికి, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, పొదుపు సంఘాల మహిళలకు పావలా వడ్డీ రుణాలు, అర్హులైన అందరికీ ఇల్లు వంటి విప్లవాత్మక పథకాలు.. సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు, పేదలకు పక్క ఇల్లువంటి పథకాలతో సమగ్రాభివృద్ధి చేశారన్నారు.

## పేద, మధ్యతరగతి ప్రజల కోసమే ఉచితంగా ఇసుక అందిస్తున్నాం

### -మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 80:
ఏపీలో ఉచిత ఇసుక విధానం అమలు లో భాగంగా నంద్యాల నియోజకవర్గంలో ఉచిత ఇసుక పథకాన్ని ప్రారంభించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఈరోజు నుంచి ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఏపీలో ఉచిత ఇసుక విధానం అమలు జరుగుతుందని అలాగే నంద్యాల నియోజకవర్గంలో కూడా ఉచిత ఇసుక ప్రారంభించటం జరిగిందన్నారు నిర్వహణ ఖర్చుల కోసం నామినల్ ధరలు , రవాణా, లోడింగ్ ఛార్జీలు మాత్రమే వసూలు చేస్తున్నామన్నారు . గత వైసీపీ ప్రభుత్వ విధానాలతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఇసుక భారంగా మారిందన్నారు వాటిని మార్చడానికి చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి ప్రజల కోసమే ఉచితంగా ఇసుక అందిస్తున్నామన్నారు . సీనరేజీ, రవాణా ఛార్జీలు చెల్లిస్తే చాలు అన్నారు.ఏపీ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమని . ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యుల భారీ ఊరట లభించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు . ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు గారు అధికారంలోకి వచ్చి నెల రోజుల లోపే అమలలోకి తెచ్చారన్నారు . ఫ్రీ శాండ్ పాలసీ అమలు చేస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేయడం ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తోందన్నారు . నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే ప్రభుత్వం విధానం అన్నారు . పారదర్శకత, ముందుచూపుతో శాండ్ పాలసీని రూపొందించడం జరిగిందని . ఇసుక మాఫియాతో కోట్లు కొల్లగొట్టిన జగన్ రెడ్డి ఒక్క ఇసుక కుంభకోణం ద్వారానే వేల కోట్లకు పైగా కొల్లగొట్టారన్నారు . వైసీపీ నేతలే స్వయంగా ఇసుకాసురు అవతారం ఎత్తి దోచుకున్నారని. పేదలు ఇల్లు కట్టుకోవడానికి రూ.10 లక్షలు ఖర్చు అయితే అందులో ఇసుక కొనడానికే రూ. 3 లక్షలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదని గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో మింగేశారని . వైసీపీ నేతలు మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇళ్లు కట్టొచ్చంటే వారి అవినీతి ఏ స్థాయిలో అవినీతి చేశారో అర్థం చేసుకోవచ్చు అన్నారు . అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధిస్తూ రాష్ట్ర ప్రజల ప్రగతే ధ్యేయంగా ఈ పాలసీ రూపొందించారని. దీనిపై నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ ఉంటుందని . ఈ ఉచిత ఇసుక పాలసీ ని నంద్యాల నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామన్నారు.

# ఘనంగా డాక్టర్ వైయస్ఆర్ 75వ జయంతి వేడుకలు

## -వైయస్సార్ కు ఘనంగా నివాళులు అర్పించినవైసిపి నాయకులు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 08:**

టీడీపీ నాయకులు విద్యంసకర విషసంస్కృతికి చరమగీతం పాడండి... మాజీ ఎంపీ పోచా, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో విగ్రహాలు, శిలాఫలకాల విద్వంసకర విషసంస్కృతికి నాందిపలికారని, ఇది మంచి పద్దతి కాదని ఇప్పటికైనా రాష్ట్రాభివృద్ధిపై దృష్టి సారించాలని, ఈ విద్వంసకర విషసంస్కృతికి ఇకనైనా చరమగీతం పాడాలని మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా హితవుపలికారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్సార్ 75వ జయంతిని పురస్కరించకుకొని స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, డా.శశికళారెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, కల్లూరి రామలింగారెడ్డి, డా.రాకేష్ రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య డా.వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ముందుగా డా.వైఎస్సార్ నిలువెత్తు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పట్టణంలోని డా.వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. మహానేత డా.రాజశేఖరరెడ్డి ఆశయాలను సాధించేందుకు ప్రతి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని, మహానేత యొక్క స్ఫూర్తిదాయకమైన జీవితం ఆదర్శం తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, మాజీ ఎంపీ, మున్సిపల్ చైర్పర్సన్, డా.రాకేష్ రెడ్డి, డా. శశికళారెడ్డి, కల్లూరిరామలింగారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డా.రాజశేఖరరెడ్డి రాష్ట్రంలో అందించిన ప్రజారంజకపాలన అందరికి స్ఫూర్తిదాయకం అన్నారు. వారు ప్రవేశపెట్టిన ఫీజురీయింబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108,104 అత్యవసరసేవలు, అనేక గొప్ప సంస్కరణలకు ఆద్యుడని కొనియాడారు. ఇటువంటి స్ఫూర్తిదాయకమైన పాలన అందించిన నాయకుని విగ్రహాలను విద్వంసం చేయడం, శిలాఫలకాలను పగులగొట్టడం టీడీపీ విషసంస్కృతికి నిదర్శనం అన్నారు. ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇప్పటికైనా ఈ విద్వంసకర చర్యలకు చరమగీతం పాడాలని హితవు పలికారు. విద్వంస కాండను ఆపాలని రాష్ట్రాభివృద్ధిపై దృష్టి సారించాలని టీడీపీ నాయకులను కోరారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలను అందించారని పాదర్శక పాలను ప్రజల ముంగిటికి చేర్చారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామని, ప్రభుత్వాలు, అధికారాలు శాశ్వతం కాదని, ప్రజలకు మంచి చేయడమే ప్రధానమన్నారు. రాష్ట్రంలో టీడీపీ నాయకులు చేస్తున్న విద్వంసకర సంస్కృతికి మంచిదికాదని,ఈ కక్ష సాధింపు చర్యలు ఇకనైనా మానుకోవాలని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు సేవలందించేందుకు అడుగులు వేయాలని, అభివృద్ధిని స్వాగతించాలని కోరారు.

## మహానందికి వెళ్లే దారి గుంతలే... గుంతలు..?

### కొన్ని ఏళ్లుగా ఛిద్రమైన రోడ్డును బాగుచేయకపోవడంతో ప్రయాణికులు నరకయాతన.







**ఆంధ్ర ప్రగతి మహానంది, జులై 08:**
గాజులపల్లె వెళ్లే దారిలో ఉన్న బోయలకుంట్ల మెట్ట నుండి మహానంది పుణ్య క్షేత్రానికి వెళ్లే రోడ్డు మోకాలి లోతు గుంతలు పడింది. ఈ రోడ్డుపై ప్రయాణమంటేనే వాహనదారులకు నరకాన్ని చూపిస్తోంది. ప్రతిరోజూ మహానంది - గాజులపల్లి మీదుగా వం దలాదిమంది భక్తులు, వాహనదారులు, రైతులు వెళుతుంటారు. రోడ్డుపై గుంతలు తప్పించబోయి చాలామంది ప్రమాదం బారినపడుతున్నారు. మహానంది - ఎంసీ ఫారం గ్రామాల మధ్య దూరం 3 కి లోమీటర్లు. అయినా ప్రయాణం పూర్తి కావాలంటే 30 ని మిషాలు పడుతుందంటే రోడ్డు ఏదుస్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఏళ్ల తరబడి అయినా పాలకుల్లో, అధికారుల్లో చలనం లేదు. మీ చావు మీరు చావండి అన్నట్లు వ్యవహరిస్తూ రోడ్డు మరమ్మ తులను పట్టించుకొనేవారే కరువయ్యారు. గత ప్రభుత్వం లో ఉన్నటువంటి శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యుడు ఏకంగా రూటుమార్చి మరీ అడ్డ దారిలో మహానందికి వెళ్ళేవారు, వారు ఒక్కరోజు వెళ్ళడానికే కష్టమై అడ్డదారుల్లో వెళుతుంటే మరి ప్రతిరోజు మేము ఎలా ప్రయాణం చేయాలి రోడ్డుపై అంటూ విమర్శించుకుంటూ ప్రస్తుత ప్రభుత్వంలో అయినా ఈ రోడ్డును బాగు చేస్తారని వాహన దారులు వేడుకుంటున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 9 జూలై 2024

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**-సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నివారించండి. -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 08:
ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన విన్నతులను వేగవంతంగా నాణ్యతతో పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించలేని సమస్యలను క్షుణ్ణంగా లబ్ధిదారునికి వివరిస్తూ ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులను ఎలాంటి పరిస్థితుల్లో బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను అత్యధిక ప్రాధాన్యత నిస్తానని సమస్యల పరిష్కారంలో విఫలమైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. సమస్యను పరిష్కరించే విధానాన్ని తాన లోతుగా పరిశీలిస్తానని...



అర్జీదారునికి ఇచ్చిన ఎండార్స్మెంట్ స్పష్టంగా అర్థమయ్యే విధంగా ఉండాలన్నారు. నిర్ణీత గడువు దాటి అర్జీలు ఎందుకు వెళ్తున్నాయని మండల కార్యాలయాల్లో ఏమి పనులు జరుగుతున్నాయని ఆమె ప్రశ్నిస్తూ బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టంకు భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులే అధికంగా వస్తున్నాయని క్షేత్రస్థాయిలో విఆర్ఓ, మండల స్థాయి వ్యవస్థ సరిగా పనిచేయడం లేదనే విషయం వ్యక్తమవుతోందన్నారు. జిల్లా కేంద్రానికి అధికంగా వినతులు వస్తున్నాయంటే మండల, డివిజన్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం లేదా అని ఆమె ప్రశ్నించారు. పనితీరు మెరుగుపరచుకొని జిల్లా కేంద్రానికి ఆయా మండల తహసిల్దార్లు, ఎంపీడీఓలు, ఆర్డీఓలు అన్ని ప్రభుత్వ సెక్టార్ల అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించి పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు

1)దొర్నిపాడు మండలం క్రిష్టిపాడు గ్రామానికి చెందిన స్వరూప తనకు వికలాంగత్వ పెన్షన్ క్రింద రూ.6,000/- లు వస్తోందని... తన కుటుంబ పోషణకు, ఆరోగ్య పరీక్షలకు వస్తున్న పెన్షన్ మొత్తం సరిపోవడంలేదని తనకు రూ.15,000/-ల పెన్షన్ మంజూరు చేయించగలరని కోరుతూ కలెక్టర్ కి దరఖాస్తు సమర్పించుకున్నారు.

2) సిరివెళ్ల మండలము బోయలకుంట్ల గ్రామ నివాసుడు కె. వెంకటేశ్వర్లు సర్వే నంబర్ 513 విస్తీర్ణంలో 2.87 ఎకరాల పొలం ఉందని... పక్క సర్వే నెంబర్ గల వ్యక్తులు కొంత స్థలం ఆక్రమించుకుంటున్నారని మండల సర్వేయర్ తో కొలతలు కొలిలిపించి తనకు న్యాయం చేయగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

3)నంద్యాల పట్టణం తెలుగు పేట నివాసితుడు మహేష్ తనకు వికలాంగత్వ పెన్షన్ పొందుతున్నానని... నిరుద్యోగినైన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తులు జిల్లా కలెక్టర్ కి సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 123 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# అధికారులు సమయపాలన పాటించండి

**-పని విషయంలో అప్రమత్తంగా ఉండండి.**
**-నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 08:
జిల్లా అధికారులు ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటనరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా అధికారులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. జిల్లాకు కొత్తగా వచ్చిన తాను అన్ని శాఖల పనితీరుపై సమగ్రంగా సమీక్షించి ఆపై క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పర్యటించి వివరాలు తెలుసుకుంటానన్నారు. పని విషయంలో తాను కఠినంగా వ్యవహరిస్తానని ఏ విషయాన్ని తేలికగా తీసుకోకుండా అధికారులందరూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రతి శాఖ సంబంధిత పైళ్లను ఈ ఆఫీస్ ద్వారానే పంపాలని అధికారులను ఆదేశించారు, తాను ఫైల్ లన్నింటినీ ఈ- ఆఫీస్ ద్వారానే పరిశీలించి క్లియర్ చేస్తానన్నారు. క్రింది స్థాయి గుమాస్తా నుండి పై స్థాయి అధికారి వరకు ఈ సైన్ తోనే ఫైల్ రావాలని కలెక్టర్ సూచించారు. కోర్టు కేసులకు సంబంధించి తాను కఠినంగా వ్యవహరిస్తానని... ఇంటీరియం ఉత్తర్వులు అమలు చేయకుండా కంటెంప్ట్ వరకు వెళ్లడం సరి కాదని... సంబంధిత కోర్టు కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.గ్రామస్థాయి కార్యాలయం నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు ప్రతి కార్యాలయ పరిసర ప్రాంతాలు, కార్యాలయపు గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఎక్కడ పారిశుధ్య లోపం కనిపించరాదన్నారు.



అప్పగించిన పనులలో అధికారులు ఒకరి మీద ఒకరు వేసుకోకుండా సమన్వయంతో బాధ్యతాయుతంగా ఆటంకం లేకుండా పనులు చేయాలని సూచించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, మీడియాతో సత్సంబంధాలు ఏర్పరచుకొని ఏమైనా సమస్యలు ఉంటే చర్చించుకుని పరిష్కరించుకోవాలన్నారు. పత్రికలలో ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి అదే రోజు మధ్యాహ్నం 3-00 గంటలలోగా రిజాయిండర్లను సంబంధిత పత్రికలకు చేర వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో ఎంపీడీఓ, తాసిల్దార్, ఏస్హెచ్ఓ లతో కోఆర్డినేషన్ చేసుకొని మండల సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. సిబ్బందికి రావలసిన ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు ఇతర సమస్యలు పరిష్కరించడంలో తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని.. పని విషయంలో కఠినంగా ఉండడంతోపాటు సిబ్బందికి అవసరమైన సహకారం కూడా అందిస్తానని కలెక్టర్ వివరించారు. అధికారులు సెలవులో వెళ్ళవలసి వస్తే మూడు రోజులు ముందుగానే అనుమతి తీసుకుని సెలవులో వెళ్లాలని ఆమె సూచించారు.

# డెంగ్యూ నివారణకు అవగాహనే కీలకం

**-జిల్లా మలేరియా వైద్య అధికారి కామేశ్వరరావు.**

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల జులై 08:**
మండల కేంద్రంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా స్థానిక ఆదర్శ పాఠశాలలో పిల్లలకూ అవగాహన , ర్యాలీ కార్యక్రమాలను మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఇశ్రత్ బేగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి వి. కామేశ్వర రావు పాల్గొని సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులంతా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలని పలు జాగ్రత్తలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
సీజనల్ వ్యాధులు డెంగ్యూ , మలేరియా ప్రజలకు సోకకుండా అవగాహన మరియు అవసరమైన చర్యలు తెలుసుకోవాలని అన్నారు. ముఖ్యంగా పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని , అదే విధంగా మన చుట్టు పక్కల ప్రాంతాలు కూడా పరిశుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలన్నారు. పూల కుండీలు , కొబ్బరి



బొండాలు , టైర్లు , ఖాళీ సీసాలు , ఫ్రిడ్జ్ వెనుక భాగంలో నీటి నిల్వలు లేకుండా చూసు కోవా లన్నారు. డెంగ్యూ దోమ మంచి నీటిలోనే పెరుగుతుందని పగటి వేళ మాత్రమే కుడుతుందని కిటికీలు మూసుకోవాలనీ, దోమ తెరలు వాడాలని సూచించారు. వర్షాకాల సమయంలో నీటి నిల్వలు ఎక్కువ ఉండకూడదని , వర్షం పడిన మరుసటి రోజున ముఖ్యంగా ఖాళీ స్థలాలలో పేరుకుపోయిన నీటి నిల్వలను వెంటనే తొలగించాలన్నారు.

ఇంటి పై కప్పు భాగంలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. రాబోయే నాలుగు నెలలు చాలా కీలకమని ఇంట్లో పుట్టిన పిల్లలు ఉంటే జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.

ఏడిస్ ఈజిప్ట్ దోమలన్నీ డెంగ్యూ జ్వరాన్ని వ్యాప్తి చేయలేవని కేవలం వైరస్ సోకిన దోమ మాత్రమే డెంగ్యూ వ్యాధి కలుగ. చేస్తుందని తెలిపారు డెంగ్యూ వైరస్ ఒకటి రెండు మూడు నాలుగు రకాలు ఉంటాయని డెంగ్యూ 3 స్టేజెస్ ఉంటుందని మొదటి దశ సాధారణమని రెండవ మూడో దశ డెంగ్యూ హిమ రేజికవర్ ఫీవర్, డెంగ్యూ షాక్ సింద్రోమ్ ప్రమాదకరమైన వని తెలిపారు. 95% కేసులు సాధారణమైనవని తెలిపారు .జిల్లాలో ఇప్పటివరకు 116 డెంగ్యూ కేసులు, మూడు మలేరియా కేసులు నమోదు అయినట్లు తెలిపారు. మలేరియా కేసులు గణనీయంగా తగ్గాయని మెదడు వాపు వ్యాధి, చికెన్ గున్యా కేసులు నమోదు కాలేదని తెలిపారు. ఏడు నుండి పది రోజులలో గ్రుడ్డు దశ నుండి పెద్ద దోమ గా మారుతుందని పెద్దదైన తర్వాత దోమలను పట్టుకోవడం కష్టమని కాబట్టి గుడ్డు లార్వా ప్యూపా దశలోనే దోమలను అరికట్టాలని తెలిపారు. మనసుల్లో ఆడ, మగ మాదిరి దోమలు ఆడా ,మగా దోమలు ఉంటాయని మగదోమ చెట్ల రసాలు మాత్రమే తాగుతుందని ఆడదోమ ప్రత్యుత్పత్తి కొరకు మనుషుల రక్తాన్ని పీల్చి వ్యాధిని కలుగజేస్తుందని తెలిపారు.

# రోడ్లు ఇరుపక్కల చెట్లు లేని ప్రాంతాల్లో చెట్లు నాటించాలి

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫీ.**

ఆంధ్ర ప్రగతి డోన్ జులై 08:
డోన్ పాత బస్టాండ్ నుంచి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు ఇరుపక్కల చెట్లు నాటించాలని సోమవారం డోన్ మున్సిపల్ ఆఫీస్ నందు ఏర్పాటుచేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో డోన్ మున్సిపల్ మేనేజర్ కి సామాజిక కార్యకర్త డోన్ ఫి మహమ్మద్ రఫీ వినతి పత్రం



అందించారు. అలాగే డోన్ పట్టణం లో మెయిన్ రోడ్లు నందు అవకాశం ఉన్నచోట్ల రోడ్డు ఇరుపక్కల చెట్లను నాటే ఏర్పాటు చెయ్యాలని డోన్ పట్టణంలోని అన్ని వీధులలో ఇంటి దగ్గర చెట్టు వేసుకునే అవకాశం ఉన్న ప్రతి ఒక్కరికి ఒక మొక్క ఇచ్చి చెట్లను పెంచే విధంగా అవగాహన కల్పించి వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని సామాజిక కార్యకర్త డోన్ పి మహమ్మద్ రఫీ కోరారు. అలాగే బిడ్జి ఫ్లైవోవర్ చివర్ల భాగమునందు స్పీడ్ బ్రేకర్స్ వేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. అలాగే రైల్వే స్టేషన్ ఏ యన్ బంగ్లా పక్క చిన్న సందు కూడలి నందు , రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న మసీదు సందు కూడలి నందు రాత్రిపూట ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని కోరారు. అలాగే డయేరియా విజృంభిస్తున్న నేపథ్యంలో రోడ్ల మీద అమ్ముతున్న తినుబండారాలపై దుమ్ము ధూళి పడకుండా తగిన ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించి అలాగే కల్తీ ఆహార పదార్థాలు, కల్తీ ఆహార వస్తువులు అమ్మకుండా అవగాహణ కల్పించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని మున్సిపల్ మేనెజర్ కు ఇచ్చిన వినతి పత్రంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వేడుకున్నారు.

# జగన్ అక్రమాస్తుల కేసులో పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్‌కు చుక్కెదురు.!

**ఆంధ్ర ప్రగతి హైదరాబాద్ జులై 08:**
జగన్ అక్రమాస్తుల కేసు నిందితుడు, పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్?కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. వాన్ పిక్ ఛార్జిషీట్ నిందితుల నుంచి నిమ్మగడ్డ ప్రసాద్?ను తొలగించేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. నిమ్మగడ్డ ప్రసాద్ వేసిన క్వాష్ పిటిషన్?ను కొట్టివేస్తూ జస్టిక్ కె.లక్ష్మణ్ తీర్పు వెల్లడించారు. కేసు నుంచి తొలగించాలని కోరుతూ సీబీఐ కోర్టులో డిశ్చార్జి పిటిషన్ వేసుకోవడానికి అనుమతినిచ్చింది. నిమ్మగడ్డ డిశ్చార్జి పిటిషన్ వేస్తే ఈ తీర్పును పరిగణనలోకి తీసుకోకుండా స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవాలని సీబీఐ కోర్టుకు తెలంగాణ హైకోర్టు తెలిపింది.

గుంటూరు, ప్రకాశం జిల్లాలో వాన్ పిక్ ప్రాజెక్టు పేరిట వైఎస్ సర్కారు సుమారు 13వేల ఎకరాల భూములను కేటాయించింది. వాన్ పిక్ ప్రాజెక్టు ముసుగులో నిమ్మగడ్డ ప్రసాద్ సుమారు 1426 కోట్ల రూపాయల విలువైన భూములను కేవలం 165 కోట్ల రూపాయలకే దక్కించుకున్నారని సీబీఐ అభియోగం. ప్రతిఫలంగా జగన్?కు నిమ్మగడ్డ ప్రసాద్ 854 కోట్ల రూపాయల లంచం ఇచ్చారని ఛార్జిషీట్?లో దర్యాప్తు సంస్థ వెల్లడించింది. నిమ్మగడ్డ ప్రసాద్?తో పాటు ఛార్జిషీట్?లోని నిందితులపై సీబీఐ కోర్టు విచారణ జరుపుతోంది.

అయితే తన పేరు తొలగించాలంటూ నిమ్మగడ్డ ప్రసాద్ వేసిన క్వాష్ పిటిషన్?పై హైకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. వాన్ పిక్ కుట్రలో నిమ్మగడ్డ ప్రసాద్?దే కీలక పాత్ర అని సీబీఐ వాదించింది. సుమారు 280 మంది సాక్షుల వాంగ్మూలాలు, వెయ్యికి పైగా డాక్యుమెంట్లను పరిశీలించిన తర్వాతే సీబీఐ కోర్టు అభియోగాలను స్వీకరించిందని వివరించింది. నిమ్మగడ్డ ప్రసాద్ సుమారు 900 ఎకరాలను ఇతరులకు అమ్మి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని సీబీఐ తెలిపింది. ముడుపులను జగన్ కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించినందుకే వాన్ పిక్ ప్రాజెక్టును, రాయితీలను కల్పించారని వాదించింది.జగన్ కంపెనీల్లో పెట్టుబడులకు, వాన్ పిక్ ప్రాజెక్టుకు సంబంధం లేదని నిమ్మగడ్డ ప్రసాద్ వాదించారు. వాన్ పిక్ ప్రాజెక్టు కోసం భూములు ఉచితంగా పొందలేదని, 13 వేల ఎకరాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్నా ఎక్కువే చెల్లించామని వాదించారు. వాన్ పిక్ ప్రాజెక్టులపై ప్రభుత్వం, రస్ అల్ ఖైమా ఎలాంటి ఫిర్యాదు చేయలేదని, సీబీఐ ఊహాజనితంగా అభియోగాలు మోపిందని నిమ్మగడ్డ వాదించారు. ఇరువైపుల వాదనలు విని రిజర్వ్ చేసిన తెలంగాణ హైకోర్టు, నిమ్మగడ్డ ప్రసాద్ క్వాష్ పిటిషన్ కొట్టివేస్తూ ఇవాళ తీర్పు వెల్లడించింది.



కేసు నుంచి తొలగించాలని కోరుతూ సీబీఐ కోర్టులో డిశ్చార్జి పిటిషన్ వేసేందుకు అనుమతివ్వాలని నిమ్మగడ్డ ప్రసాద్ తరఫు న్యాయవాది కోరగా అందుకు ఉన్నత న్యాయస్థానం అంగీకరించింది. నిమ్మగడ్డ ప్రసాద్ డిశ్చార్జి పిటిషన్ వేస్తే అందులోని అంశాల ఆధారంగానే నిర్ణయం తీసుకోవాలని, ఈ తీర్పును పరిగణనలోకి తీసుకోవద్దని సీబీఐ కోర్టుకు హైకోర్టు తెలిపింది. వాన్ పిక్ చార్జిషీట్?లో విశ్రాంత ఐఆర్ఏఎస్ అధికారి కేవీ బ్రహ్మానందరెడ్డి డిశ్చార్జి పిటిషన్?ను కూడా గతంలో హైకోర్టు కొట్టివేసింది. నిందితుల జాబితా నుంచి వాన్ పిక్ ప్రాజెక్టు పేరును తెలంగాణ హైకోర్టు తొలగించగా, సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# నీట్ పరీక్ష నిర్వహణను రాష్ట్రాలకు అప్పగించాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 08: నీట్ పేపర్ లీకేజీ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని నీట్ పరీక్షలు రద్దు చేసే విధంగా ప్రయత్నం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ



పిలుపులో భాగంగా నంద్యాల జిల్లాలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ సమస్యపై అసెంబ్లీలో పార్లమెంట్లో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రజాప్రతినిధులు గళం విప్పాలని కోరారు ఒకే పరీక్షలో 67 మందికి ఫస్ట్ ర్యాంకులు ఏ విధంగా వస్తాయని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు పరీక్ష పేపర్ లీకేజ్ జరిగిన కూడా అవినీతి జరగలేదని కేంద్ర ప్రభుత్వం అప్పటికి వేయడం సిగ్గుచేటు అని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి దాదాపు 70 వేల మంది నీట్ ఎగ్జాం రాసారని వారికి న్యాయం చేకూర్చేలా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని తెలిపారు స్వయంగా విద్యార్థులే 30 లక్షలకు పరీక్ష పేపర్ ను తీసుకున్నామని చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం దానిపై ఇంతవరకు కూడా నోరు మెదపకపోవడం చాలా దారుణమని తెలిపారు దానికి కారణమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాను వెంటనే బర్త్ రఫ్ చేయాలని నీట్ పరీక్షా నిర్వహణను రాష్ట్రాలకే అప్పగించాలని డిమాండ్ చేస్తున్నాం నీట్ పరీక్షల నిర్వహించడంలో విఫలమైన ఎన్ టి ఏ సంస్థను తక్షణమే రద్దు చేయాలని కోరారు.